ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది 03.02.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. బసంత్ పంచమి సందర్భంగా ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో మూడవ అమృతస్నానాలు కొనసాగుతున్నాయి.
2. భారతీయ-అమెరికన్ గాయని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్త చంద్రికా టాండన్ గ్రామీ అవార్డును గెలుచుకున్నారు.
3. అమెరికా నుండి దిగుమతయ్యే వస్తువులపై కెనడా, మెక్సికోలు ప్రతీకార సుంకాలను విధించా .
4. చదరంగంలో, భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద ప్రతిష్టాత్మక టాటా స్టీల్ మాస్టర్స్ 2025 టైటిల్‌ను గెలుచుకున్నారు.

--------------------------------

**NEW. MAHAKUMBH - AMRIT SNAN**

బసంత్ పంచమి సందర్భంగా ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో మూడవ అమృతస్నానాలు కొనసాగుతున్నాయి. అమృతస్నానం మహా కుంభమేళాలో అత్యంత ముఖ్యమైన పవిత్రమైన ఆచారం. కాగా మొదటి రెండు అమృతస్నానాలు జనవరి 14వ తేదీన మకర సంక్రాంతి నాడు, జనవరి 29వ తేదీన మౌని అమావాస్య నాడు జరిగాయి. ఇందు కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పటిష్టమైన

భద్రతా ఏర్పాట్లు చేసింది. మహాకుంభమేళా ప్రాంతంలో వాహనాలను, VIP రాకపోకలను నిషేధించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సనాతన ధర్మ సమ్మేళనంగా గుర్తింపు పొందిన మహా కుంభమేళా జనవరి 13న ప్రారంభమైంది. ఇప్పటివరకు 35 కోట్లకు పైగా భక్తులు సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు.

**NSD**

-------------------------

## PAR-KUMBH

మహాకుంభ ఘటనపై చర్చకు ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేయడంతో ఈ రోజు పార్లమెంటు ఉభయ సభలలో గందరగోళం నెలకొంది. ఈ ఉదయం సభ సమావేశమైనప్పుడు, ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహాకుంభ్‌లో నిర్వహణ లోపాన్ని ఆరోపిస్తూ ప్రతిపక్ష పార్టీలు నినాదాలు చేయడం ప్రారంభించాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, రాష్ట్రపతి ఉభయ సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ మహాకుంభ్ గురించి ప్రస్తావించారని రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సమయంలో సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేయవచ్చని చెప్పారు. సభ గౌరవాన్ని కాపాడాలని, సభ కార్యకలాపాలు కొనసాగడానికి అనుమతించాలని ఆయన సభ్యులను కోరారు. కాగా రాజ్యసభలో, సభ సమావేశమైన వెంటనే ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై నినాదాలు చేయడం ప్రారంభించాయి. మహాకుంభ ఘటన తదితర అంశాలపై ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన వాయిదా నోటీసులను ఛైర్మన్ జగదీప్ ధంఖర్ తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (UBT), RJD తదితర  ప్రతిపక్ష పార్టీలు సభ నుండి వాకౌట్ చేశాయి. కాగా సభలో కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతున్నాయి.

**NSD**

-------------------

## DAY GRAMMY AWARDS

భారతీయ-అమెరికన్ గాయని, ఔత్సాహిక పారిశ్రామిక వేత్త చంద్రికా టాండన్ ఉత్తమ నూతన యుగం, యాంబియంట్ లేదా చాంట్ ఆల్బమ్ విభాగంలో 'త్రివేణి' ఆల్బమ్‌కు గ్రామీ అవార్డును గెలుచుకున్నారు. సంగీత ఉత్సవంగా జరుపుకునే 67వ వార్షిక గ్రామీ అవార్డుల ప్రధానోత్సవం ఈరోజు లాస్ ఏంజిల్స్ లోని క్రిప్టో.కామ్ అరీనాలో ప్రారంభమైంది. బియాన్స్ 11 నామినేషన్లతో అగ్రస్థానంలో ఉన్నారు. కౌబాయ్ కార్టర్ ఉత్తమ కంట్రీ ఆల్బమ్ కు గాను ఈ నామినేషన్స్ పొందారు. గ్రామీ చరిత్రలో 99 నామినేషన్లతో అత్యధికంగా నామినేట్ చేయబడిన కళాకారిణిగా బియాన్స్ నిలిచారు. కాగా షార్ట్ అండ్ స్వీట్ ఆల్బమ్ కు గాను సబ్రినా కార్పెంటర్ మొదటి గ్రామీని గెలుచుకున్నారు.

**NSD**

---------------

## CANADA-MAXICO-TARRIFFS

తమ దేశంలోకి అమెరికా నుండి దిగుమతయ్యే వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించాలని కెనడా, మాక్సికోలు ఆదేశించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దిగుమతులపై భారీ సుంకాలను విధించిన అనంతరం ఈ పరిణామం చోటు చేసుకుంది. 25 శాతం సుంకాలతో అమెరికా నుండి దిగుమతి చేసుకునే 30 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను కెనడా లక్ష్యంగా చేసుకుని ప్రతీకార చర్యకు దిగగా ఈ ఆంక్షలు రేపటి నుండి అమల్లోకి వస్తాయి. రెండవ

జాబితా ప్రజలతో సంప్రదించాకా అమలు కానుంది. ఈ దిగుమతులలో ప్రయాణీకుల వాహనాలు, ట్రక్కులు, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులు, కొన్ని పండ్లు, కూరగాయలు, ఆవు మాంసం, పంది మాంసం, పాల ఉత్పత్తులు ఉన్నాయి. ట్రంప్ ప్రభుత్వం కెనడా, మెక్సికో వస్తువులపై 25 శాతం, సుంకాలు విధించాక కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, మెక్సికన్ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ శనివారం పరస్పరం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. కాగా ఇరు దేశాల మధ్య బలమైన ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకోవడానికి కెనడా, మెక్సికో అంగీకరించాయని కూడా కెనడా ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

--------------------

## DELHI CAMPAIGNING

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఈ రోజు చివరి రోజు. బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీల ప్రముఖ నాయకులు ఓటర్లను ఆకర్షించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రోజు మధ్యాహ్నం బురారి ప్రాంతంలో జరిగే బహిరంగ సభలో బీజేపీ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ప్రసంగించనున్నారు. బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా వివిధ నియోజకవర్గాల్లో జరిగే బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఈ మధ్యాహ్నం బహిరంగ సభలో, రోడ్ షోలో పాల్గొంటారు. ఆప్ సీనియర్ నాయకుడు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఈరోజు

ఢిల్లీలో జరిగే పలు బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. కాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కస్తూర్బా నగర్ ప్రాంతంలో రోడ్ షో నిర్వహించనున్నారు. మొత్తం 699 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 70 మంది సభ్యులు గల ఢిల్లీ అసెంబ్లీకి ఈ నెల 5వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. ఈ నెల 8వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

**NSD**

-----------------------

## AUSTRALIA-FLOOD

ఆస్ట్రేలియాలోని ఉత్తర క్వీన్స్ ల్యాండ్ లో తీవ్రమైన వరదలు సంభవిస్తున్నాయి. ఆరు దశాబ్దాలలో ఎన్నడూ లేనంతంగా ఈ వరదలకు శుక్రవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణం. కాగా 1,000 మి.మీ కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. పరిస్థితి ప్రమాదకరంగా ఉందని అధికారులు హెచ్చరించారు. ఇంఘమ్‌లో సహాయ రక్షణ పడవ బోల్తా పడటంతో ఒక మహిళ మరణించారు. , వేలాది మంది తమ ఇళ్లను ఖాళీ చేశారు. టౌన్స్‌విల్లే తదితర వరద ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. టౌన్స్‌విల్లే విమానాశ్రయం మూతపడింది. సూపర్ మార్కెట్లలో తాజా ఆహారం కొరత ఏర్పడింది.

**NSD**

------------------------------

## EC-EXIT POLLS

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు, ఉత్తరప్రదేశ్, తమిళనాడులలో ఒక్కో స్థానానికి జరిగే ఉప ఎన్నికలపై ఓటింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ పై ఎన్నికల సంఘం నిషేధం విధించింది. టెలివిజన్ ఛానెల్‌లు, రేడియో స్టేషన్లు, వార్తా సంస్థలతో సహా  సహా అన్ని మీడియా సంస్థలు ఈ నిషేదాన్ని పాటించాలని ఎన్నికల సంఘం  ఒక నోటిఫికేషన్‌లో ఆదేశించింది. ఓటింగ్ ముగిసే ముందు 48 గంటల వ్యవధిలో ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం అయ్యే ఏవైనా అభిప్రాయ సేకరణలు లేదా సర్వే ఫలితాలకు కూడా ఈ నిషేధం వర్తిస్తుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 5వ తేదీన జరగనున్నాయి, ఓట్ల లెక్కింపు 8వ తేదీన జరగనుంది.

**NSD**

------------------------

**REV WORLD BOOK FAIR**

న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహిస్తున్న ప్రపంచ పుస్తక మహోత్సవంలో దేశం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పుస్తక ప్రేమికులు పాల్గొంటున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి తొమ్మిది రోజులు పాటు ఈ ఉత్సవం జరుగుతుంది. 50 కి పైగా దేశాలు ఈ పుస్తకాల ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. ఈ సంవత్సరం రష్యాతో పాటు ఇటలీ, ఫ్రాన్స్, ఖతర్ ,యూఏఈ, స్పెయిన్, సౌదీ అరేబియా, కొలంబియా, టర్కీ వంటి అనేక దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. దాదాపు 2 వేల మంది ప్రచురణ కర్తలు, 1000 మంది  వక్తలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. విద్యా సంబంధ పుస్తకాల నుండి నవలల వరకు జీవిత

చరిత్రల నుండి కామిక్ పుస్తకాల వరకు వివిధ రకాల పుస్తకాలను ఈ ప్రదర్శనలో ఉంచారు.

**NSD**

----------------------

## CHESS- TATA STEEL

చదరంగంలో, భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద ప్రతిష్టాత్మక టాటా స్టీల్ మాస్టర్స్ 2025 టైటిల్‌ను గెలుచుకున్నాడు. నిన్న రాత్రి నెదర్లాండ్స్ లోని విజ్క్ ఆన్ జీలో జరిగిన టైబ్రేకర్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి. గుకేష్‌ను ప్రజ్ఞానంద ఓడించాడు. ఈ విజయంతో ఆయన 2006లో విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ప్రతిష్టాత్మక టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయ క్రీడాకారుడు అయ్యారు.

**NSD**

-----------------------------

## IMD-WEATHER

బీహార్, ఒడిశా, అస్సాం, మేఘాలయ, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో ఉదయం, రాత్రి సమయాల్లో దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) తెలియజేసింది. రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది. పశ్చిమ హిమాలయ ప్రాంతంలో రాబోయే రెండు రోజుల్లో తేలికపాటి వర్షపాతం గానీ హిమపాతం గానీ సంభవించే అకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

----------------------------

**KARNATAKA-ISRO-NVS 02**

భారత నావిగేషన్ ఉపగ్రహం NVS 02 నిన్న కక్ష్య పెంపు ప్రక్రియను నిర్వహిస్తున్నప్పుడు సాంకేతిక లోపం ఎదుర్కొందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తెలియజేసింది. అంతరిక్ష నౌకలోని థ్రస్టర్‌లను కాల్చడానికి ఆక్సిడైజర్‌ను అనుమతించే కవాటాలు తెరుచుకోకపోవడంతో ఈ సమస్య ఎదురైందని ఇస్రో సామాజిక వేదికలో పేర్కొంది. అయితే, ఈ ఉపగ్రహాన్ని కర్ణాటకలోని హసన్ మాస్టర్ కంట్రోల్ కేంద్రం పర్యవేక్షిస్తోందని, ఉపగ్రహంలోని వ్యవస్థలు సరిగానే  ఉన్నాయని ఇస్రో తెలియజేసింది.

**NSD**

--------------------------

**NM** **DP-II**
**03.02.2025**
**DAY GRAMMY AWARDS**

Indian-American vocalist and entrepreneur Chandrika Tandon has won the Grammy award for the album 'Triveni' in the Best New Age, Ambient or Chant Album category. The 67th Annual Grammy Awards kicked off at the Crypto.com Arena in Los Angeles today, celebrating the music and resilience.

As Per the media reports, Beyoncé led the nominations with 11, winning Best Country Album for Cowboy Carter, making her the most nominated artist in Grammy history with 99 nods. Sabrina Carpenter won her first Grammy for for her album Short and Sweet, Kendrick Lamar won multiple awards for his diss track “Not Like Us,” and The Beatles won Best

Rock Performance for their AI-assisted track "Now and Then." Doechii made history as the third woman to win Best Rap Album.

Other stars like Billie Eilish, Taylor Swift, Miley Cyrus, Olivia Rodrigo, and Charli XCX also shined on the red carpet.<>

**MAYUR/NET/0911**

**SKS MP-I**
**03.02.2025**
**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast dense fog conditions over Bihar, Odisha, Assam,
Meghalaya, Punjab, Haryana and Chandigarh during the morning and night hours today. The weather agency predicted thunderstorm accompanied with lightning at isolated places over Rajasthan today. The met department forecast scattered to fairly widespread light to moderate rainfall or snowfall over Western Himalayan Region during the next two days. The IMD said, light rainfall also likely over adjoining plains of Northwest India during the next two days.

The IMD said that most parts of the country will witness no significant change in minimum temperatures during the next 2-3 days.

**SAKLEN/0707 HRS**

**SKS :: HK MP-I 03.02.2025**
**NEW. MAHAKUMBH - AMRIT SNAN**

The third Amrit Snan of Mahakumbh is underway on the occasion of Basant Panchami in Prayagraj, Uttar Pradesh. The Amrit snan is the most significant and sacred ritual of the Maha Kumbh Mela. The first two Amrit Snan took place on 14th January, Makar Sankranti and 29th January on Mauni Amavasya.

The Uttar Pradesh government has implemented a robust security plan and the Mela area of Mahakumbh has been designated as no vehicle and no VIP zone. The Maha Kumbh Mela, recognized as the world's largest religious gathering, commenced on 13th January and more than 35 crore devotees have taken holy dip in sangam so far.

Now we go over live to our correspondent Aman yadav who is at Triveni Sangam in Prayagraj.

**Q1.** Aman, what kind of enthusiasm you are witnessing on Basant Panchami Amrit Snan ?

**(LIVE - AMAN)**

**Q2.** What are the security arrangements are in place for smooth conduct of Amrit Snan?

**(LIVE - AMAN)**

Thank you Aman for that update.

**<>DIPENDRA/AMAN/PRAYAGRAJ/MAIL/0725 HRS**

**SKS MP-II 03.02.2025**

**AUSTRALIA-FLOOD**

In Australia, Northern Queensland is experiencing its most severe flooding in over six decades, as relentless rains have poured more than 1,000mm of water since Friday. Authorities have warned that the situation is dangerous and life-threatening, with record-breaking rainfall anticipated to persist throughout the day.

According to the media reports, one woman died when a rescue boat capsized in Ingham, while thousands have evacuated their homes. About 1,700 homes in Townsville are at risk of inundation, and many residents are without power. Rescue efforts are hampered by road closures and supply shortages, with Townsville airport shut and supermarkets running out of fresh food.Locals are also warned of crocodiles displaced by the floods. Experts link the increasing intensity of such events to climate change.

**MAYUR/NET/0714 HRS**

**KGS EP-I 02.02.2025**

**REV WORLD BOOK FAIR**

A large number of book lovers from all over the country are enjoying the New Delhi World Book Fair organized at Bharat Mandap in the national capital. The nine-day event was inaugurated by President Droupadi Murmu yesterday. More than fifty countries are participating in the book fair. A report:

**[ VC - Adarsh / dubbing ]**

*This year, in addition to Russia being the focus nation, the Fair will see participation from several countries like Italy, France, Qatar, UAE, Spain, Saudi Arabia, Colombia and Turkey. Nearly two thousand publishers and one thousand speakers are attending the event.*

***The Book Fair contains a wide collection of books of different types and genres, ranging from educational books to novels, from biographies to comic books. Apart from this, parents were also seen shopping for books with children in the pavilion specially made for the kids.***

*Talking to Akashvani News, Chiku Kumar from Bihar shared his experiences about the fair.*

**[ SB - Chiku Kumar / mail ]**

*Prabhat Kumar, a representative of Prabhat Publications in the book fair, told Akashvani News that this time a large number of book lovers are coming to the fair and looking at the books of their interest.*

**[ SB - Prabhat Kumar / mail ]**

***The World Book fair is open for book lovers till the 9th of this month, between 11 am and 8 pm. Adarsh for Akashwani News, Delhi.***

**<><>ADARSH/2037**

**SKS MP-II 03.02.2025**

**CHESS- TATA STEEL**

In Chess, Indian Grandmaster R. Praggnanandhaa clinched the prestigious Tata Steel Masters 2025 title in a thrilling showdown, defeating reigning World Champion D. Gukesh in a nail-biting tiebreaker last night at Wijk aan Zee, Netherlands. This victory makes R. Praggnanandhaa the first Indian since Viswanathan Anand in 2006 to claim the prestigious title.

The 14-player round-robin event ended dramatically, with both Gukesh and Pragg tied at 8.5 points after 13 rounds. Gukesh, unbeaten throughout the tournament, lost his final classical game to Grandmaster Arjun Erigaisi, while Pragg was defeated by Vincent Keymer in a long battle.

In the tiebreak, Gukesh won the first of two blitz games and needed only a draw in the second to secure the title. However, Pragg staged a stunning comeback, winning both blitz games to clinch the championship.<>

**MAYUR/NET/0546**

**DELHI CAMPAIGNING**

Today is the last day of campaigning for the Delhi assembly elections. Leaders and star campaigners from BJP, AAP and Congress have left no stone unturned to woo the voters, with roadshows, door to door campaigns and public meetings across the city. BJP President Jagat Prakash Nadda will address a public meeting in the Burari area this afternoon. Senior BJP leader and Union Home Minister Amit Shah is also going to address public meetings in different constituencies of the national capital. Aam Aadmi Party national convenor Arvind Kejriwal is scheduled to hold a public meeting and a road show this afternoon. Senior AAP leader and Punjab Chief Minister Bhagwant Mann will also be addressing several public meetings in the city today. Congress MP Priyanka Gandhi is going to hold a road show in the Kasturba Nagar area to seek votes in favour of the party candidates.

A total of 699 candidates are in the fray. Elections for the 70 member Delhi Assembly will be held on Wednesday, and the counting of votes will take place on Saturday.

**NM** **DP-II**

**03.02.2025**

**CANADA-MAXICO-TARRIFFS**

Canada and Maxico have ordered retaliatory tariffs on goods from the United States. This follows US President Donald Trump ordering sweeping tariffs on imports from Canada, Mexico and China.

Canada is initially targeting US 30 billion dollars in goods imported from the US with tariffs of 25 per cent. The restrictions will come into force from tomorrow.

A second list will be unveiled soon and will be implemented after public consultation. This will include passenger vehicles, trucks, steel and aluminum products, certain fruits and vegetables, beef, pork, dairy products and more.

Mexico has declared that it will impose retaliatory tariffs, without mentioning any rate and products.

Canadian Prime Minister Justin Trudeau and Mexican President Claudia Sheinbaum spoke on phone on Saturday after Trump's administration imposed sweeping 25 per cent tariff on goods from Canada and Mexico, and 10 per cent on imports from China. Canada's Prime Minister office in a statement said that Canada and Mexico agreed to enhance the strong bilateral relations.

Canada is the largest export market for 36 states and Mexico is the largest trading partner of the US. Canada and Mexico ordered the tariffs despite Trump's further threat to increase the duties charged if retaliatory levies are placed on American goods. At the local level, some authorities in provinces like Ontario, British Columbia and Nova Scotia will remove American liquor brands from government store shelves.

<><>**NEELAM/PTI/1044<><>**

**MN DP-I**

**03.02.2025**

**EC-EXIT POLLS**

The Election Commission has imposed a ban on exit polls for the Delhi assembly election and the bye-elections for one seat each in Uttar Pradesh and Tamil Nadu from 7 AM to 6:30 PM on the voting day. In a notification, the commission directed all media outlets, including television channels, radio stations, and news agencies, to comply with this restriction. The ban also extends to any opinion polls or survey results broadcast on electronic media during the 48-hour period leading up to the conclusion of voting.

The Delhi assembly election is scheduled for the 5th of this month, with the counting of votes to take place on February 8th.

**SAKLEN/1046**

**MN::NIR DP-I**

**03.02.2025**

**KARNATAKA-ISRO-NVS 02**

The Indian Space Research Organisation ISRO has informed that its navigation satellite NVS 02 encountered a technical glitch yesterday while the orbit raising manoeuvre was being carried out. In its social media post, the space agency has informed that the orbit

raising operations towards positioning the satellite to the designated orbital slot could not be carried out as the valves for admitting the oxidizer to fire the thrusters onboard the spacecraft did not open. It has however said that the Master Control Facility at Hassan in Karnataka is monitoring the satellite remotely and its systems are healthy. It has further said in its post that the satellite is currently in elliptical orbit and alternate strategies are being worked out to make the satellite functional. Its solar panels were successfully deployed and the power generation was nominal. GSLV F15th rocket had successfully placed the navigation satellite NVS 02 into the Geosynchronous Transfer Orbit on January 29th.

**<><>Sudhindra, Bengaluru, Mail, 1055 Hrs**

**MN::DIVYA DPP-I 03.02.2025**
**PAR-KUMBH**

Both the Houses of Parliament today witnessed noisy scenes as the opposition parties demanded discussion on the Mahakumbh incident.

In the Lok Sabha when the House met this morning, opposition parties started sloganeering alleging mismanagement at the Mahakumbh in Prayagraj. Lok Sabha Speaker Om Birla said, the President in her address to the joint sitting of the Lok Sabha and the Rajya Sabha, mentioned about the Mahakumbh. He said, members can put their views during the discussion on the motion of thanks on the President' address. He asked the members to maintain the dignity of the House and allow the House to function.

In the Rajya Sabha, the opposition parties started sloganeering over the issue as soon as the House met for the day. Chairman Jagdeep Dhankhar disallowed the adjournment notices moved by the opposition parties over the Mahakumbh incident and other issues. Opposition parties including Congress, Samajwadi Party, Shiv Sena (UBT), RJD and others staged a walkout from the House.

However, amid the ruckus the House is taking up the listed business.

**<><><> Parliament Team/1205**